చిన్నకథ



# చీకట్లో చిరువెలుగు

– ఇందిరా రంగారావు

పోస్టు అని గేటు దగ్గర నుంచి కేక పెట్టాడు పోస్టు మేన్. డాక్టరు చంద్రశేఖర్ వరండాలో కూర్చుని పేపరు చదువుకొంటున్నాడు. "స్పీడు పోస్టు సార్ సంతకం పెట్టండి ఇక్కడ" అంటూ రీసీటు ఉన్న పేపర్లు శేఖరు చేతికిచ్చాడు. సంతకం పెట్టి థేంక్సు చెప్పాడు పోస్టు మేనుకి. "సార్ మీరొక్కరే పోస్టు మేన్ని గౌరవం ఇచ్చి మాట్లాడుతారు. మా వృత్తిని గౌరవించి మాట్లాడినందులకు నేను ఎంతగానో సంతోషపడ్డాను సార్" అంటూ సైకిలు తొక్కుకుంటూ వెళ్ళిపోయాడు.

వరండాలో ఉన్న వాలు కుర్చీలో కూర్చుని కవరు తెరిచిచూశాడు. పల్చని ఉల్లి పొరలాంటి నాలుగు పేజీల ఉత్తరము సింధియా నించి వచ్చింది. ఆనందంతో బాటు ఆశ్చర్యాన్ని కల్గించింది. ఉత్తరము చదువుతూనే బాధతోను సిగ్గుతోను కుంగిపోయాడు. పూర్తిగా చదివిన తర్వాత తృప్తిగాను, గర్వంగాను అనుభూతిని పొందాడు. Ms.CYNTHIA ఒక్కసారిగా హైదరాబాదు ప్రయాణం మదిలో మెదిలింది.

డాక్టరు చంద్రశేఖరు ఇంజనీరింగ్ కన్సల్‌టెన్సీని, బెంగుళూరులోని ముఖ్యమైన ఆఫీసులు వుండే చోట, అతని ఆఫీసు పెట్టుకొని పనిని బాగానే విస్తరింపజేస్తున్నాడు. హైదరాబాదులో ఒక మీటింగును ఎటెండ్ చేయడానికి వెళ్లాల్సి వచ్చింది. త్వరగా అన్ని పనులు ముగించుకుని బెంగుళూరు–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ని చేరుకున్నాడు. కంపార్టుమెంటు ఖాళీగానే ఉంది. ఎదురుగా ఒక నలభై సంవత్సరాల వయసు గల ఆస్ట్రేలియన్ వనిత సామాన్లన్నీ సర్దుకుని కూర్చుని వుంది. ఇంకో తోటి ప్రయాణీకుడు కూర్చుని ఉన్నాడు. ముగ్గురు ఒకరికొకరు పరిచయం చేసుకోటమయ్యింది. ఆస్ట్రేలియన్ వనిత పేరు సింధియా అని, ఇంకో అతని పేరు భువన్ సింగ్ అని చంద్రశేఖర్ తెలుసుకున్నాడు. సింధియా ఆస్ట్రేలియాలో ఇంగ్లీషు లిటరేచరు లెక్చరరుగా పనిచేస్తోంది. ఆమెను మైసూరు విశ్వవిద్యాలయానికి ఆర్.కె.నారాయణన్ రాసిన కొన్ని గ్రంథాలను గురించి పరిశోధించవల్సినదిగా ఆరు నెలలు డిప్యూటేషన్ మీద ఇండియాకు రావడం జరిగింది. సింధియా ఇంగ్లీషు లిటరేచరు సబ్జెక్టు గురించి ఒక పేపరు ప్రెజెంటు చేయదానికి ఉస్మానియా యూనివర్శిటీ వారి ఆహ్వానం మీద హైదరాబాదు వెళ్తోంది.

భువన్‌సింగు మేఘాలయాకి చెందిన వ్యక్తి. కలకత్తాలో వాళ్ళ పూర్వీకుల హోటలు పనిచేసుకుంటున్నాడు. చంద్రశేఖరు, భువన్ సింగ్, సింధియా రైలు ప్రయాణంలో ఒకర్ని గురించి మరొకరు తెలుసుకొన్నందువలన మంచి స్నేహితులయ్యారు. వాళ్ళ ముగ్గురు ఇండియన్ రైల్వే గురించి, ఆస్ట్రేలియా జీవితం గురించి, హోటలు పరిశ్రమలోని కష్ట నష్టాలను గురించి, ఇంజనీరింగు కన్సల్‌టెన్సీ పని విషయాలను గురించి, ఇంగ్లీషు లిటరేచరు, ప్రసిద్ధ గ్రంథాలను గురించి చర్చించుకోటం వలన ప్రయాణం బాగా అయ్యింది. డిన్నరు ఆర్డరు చేసుకొని తిన్నారు ముగ్గురు. పడుకోబోయే ముందు సింధియాని హెచ్చరించారు. రైలులో దొంగతనాలు అవుతూంటాయని అందులోను మీరు బయట దేశానికి చెందిన వ్యక్తి కాబట్టి, సామాన్లు ముఖ్యంగా హ్యాండ్ బేగ్ జాగ్రత్తగా చూసుకోవల్సిందిగా ప్రత్యేకించి మరీ చెప్పారు. చంద్రశేఖర్, భువన్ సింగ్. ప్రొద్దున్న నుంచి ప్రయాణం బడలిక వలన నిద్రకుపక్రమించారు. ప్రొద్దున స్టేషను వచ్చే ముందు ఒక్కొక్కరే తమతమ సామాన్లు తీసి బయట పట్టుకెళ్లటానికి వీలయేలా పెట్టుకొన్నారు.

చంద్రశేఖరుకి సింధియా, భువన్ సింగ్ తమ విజిటింగు కార్డులు యిచ్చారు. అవి పర్సులో పెట్టుకుని చంద్రశేఖరు తన విజిటింగు కార్డులు సింధియా, భువన్‌సింగ్‌లకు అందించాడు. బేగంపేటలో దిగాలి తను. స్టేషన్ వచ్చేసింది. ఇద్దరికి షేక్ హాండ్ ఇచ్చి హేవ్ ఏ నైస్ టైం అని దిగి నడుచుకుంటూ జనంలో కల్సిపోయాడు. సికింద్రాబాదు స్టేషనులో సింధియా దిగిపోయింది. భువన్ సింగ్ "కాచిగూడలో దిగుతాను పని చూసుకుని వెళ్ళిపోతాను కలకత్తాకి" అని చెప్తుండగా రైలు దూరమయ్యింది.

సింధియాను ఉస్మానియా యూనివర్శిటీ తరఫున కుమారిరాజ్యలక్ష్మి అనే ఆమె వచ్చి రిసీవ్ చేసుకొంటారని తెలియబర్చటంతో, ఆమె ఎదురు చూస్తుంది. స్టేషన్ ఖాళీ అయ్యింది. వెంటనే టెలిఫోను బూతు దగ్గరకు వెళ్ళి డైరీలో రాసుకున్న నంబరుకి డయలు చేసింది. అది యూనివర్శిటీ ఆఫీసు నంబరు. ఆదివారం కావడంతో "రాజ్యలక్ష్మి వెళ్ళలేదు స్టేషన్‌కి" అని తెలియజేసింది అని కేర్ టేకరు తెలియజేశాడు. సింధియాకు ఏమి

# లవర్స్‌కు 10 కమాండ్‌మెంట్స్



వచ్చే సంచికలో

చేయాలో తోచలేదు. "మీరు కొంత సమయం అక్కడే ఉన్నట్టయితే ఎవరైనా పంపడానికి ప్రయత్నిస్తానని కేర్ టేకరు ఫోను పెట్టేశాడు.

సింధియా తన లగేజ్, హ్యాండ్ బ్యాగుతో స్టేషను చివర్న ఉన్న బెంచీ దగ్గరకు నడుచుకెళ్ళి కూర్చుంది. చల్లని గాలి వీస్తుంటే రిలాక్సు అయ్యింది. అలా మగత కమ్మేసి, కునుకు పట్టింది. సడన్‌గా సింధియా లేచి తన కోసం ఎవరైనా వచ్చి వుంటారేమో అని లగేజ్ తీసుకుందామని చూస్తే అవన్నీ మటుమాయమయ్యాయి. హెల్ప్ లెస్‌తో పరుగును నడుచుకుంటూ అందర్నీ ప్రశ్నించింది. "నా లగేజిని తీయటం ఎవరైనా చూశారా" అని ఎటువంటి సహాయము దొరకనందున రైల్వే పోలీసుని వెళ్ళి కల్సింది. కేసు నమోదు చేసుకున్నాడు. ప్యాంటు జేబు తడిమి చూసుకుంది సింధియా. పాస్ పోర్టున్న చిన్న కవరు అదృష్టం కొద్దీ జేబులో ఉంది. చేతిలో డబ్బు లేదు.స తెలియని దేశం నిస్సహాయత వలన, కళ్ళలో తడి చూశాడు రైల్వే పోలీసు. "ఈ వంద రూపాయిలు ఉంచండి. మీ వస్తువులు దొరికేలా వీలయినమటుకు ప్రయత్నిస్తానంటాడు. ఎంతగానో కృతజ్ఞతను వెల్లడిస్తుంది. "మీరు బెంగుళూరు వాపస్ వెళ్ళాలనుకొంటున్నారు. టిక్కెట్టు గురించి వాకబు చేసి తెలియజేస్తాను. అంతవరకు వెయిటింగ్ రూంలో కూర్చోండి" అంటాడు రైల్వే పోలీసు. భారంగా అడుగులు వేసుకొంటు వెయిటింగ్ రూమ్ చేరుకొంది. అక్కడ భువన్ సింగు సామాన్లు తీసుకొని బయటకు వెళ్ళబోతూ సింధియాను చూట్టం జరిగింది.

"మిస్ సింధియా మీరు ఇక్కడే ఉన్నారు, ఎవరూ మిమ్మల్ని రిసీవ్ చేయటానికి రాలేదా?" అని ఆత్రుతతో అడిగాడు భువన్ సింగ్. తన ఆత్మ బంధువు, ఆపద్బాంధవుడు కనిపించినంత ఆనందంతో అతని దగ్గరకు వెళ్ళి చేతులు పట్టుకుంది. కంటినిండా నీరు కమ్ముతుండగా జరిగిన సంఘటన గురించి విశదీకరించి చెప్పింది సింధియా.

భువన్ సింగ్ తన కలకత్తా ప్రయాణం విరమించుకున్నాడు. సింధియాను పిల్చుకొని షాపింగ్ సెంటర్‌కి పిల్చుకెళ్ళాడు. ఒక హ్యాండు బ్యాగ్, కొన్ని డ్రస్సులు కొనిచ్చాడు. సింధియా అభ్యంతరం చేయలేదు. కొంత డబ్బు చేతికిచ్చాడు. ఏమైన మిగిలితే తీసుకోండి అని. టాక్సీ పిల్చుకొచ్చాడు సింధియాను పిల్చుకొని స్టారు హోటలు గ్రీన్ పార్కుకి పిల్చుకెళ్ళాడు. 'మీరు వెళ్ళి ఫ్రెష్ అయి రండి. నేను లాంజ్‌లో కూర్చుంటాను" అని చెప్పాడు భువన్ సింగ్.

సింధియా డ్రెస్ ఛేంజ్ చేసుకొని ఫ్రెష్ అయి వచ్చింది. ఇద్దరు కల్సి లంచ్ ఆర్డరు చేసుకుని తిన్నారు. కాసేపు విశ్రాంతి తీసుకోండి. నాకు హోటలు వాళ్ళు తెల్సిన వాళ్ళే. మీ రిటర్ను టిక్కెట్టు బెంగుళూరుకి కొని తెస్తానని వెళ్ళిపోతాడు.

స్టేషనుకి చేరుకొంటారు. బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ప్లాటుఫాంలో ఉంది. ఎ.సి. కంపార్టుమెంటుకి తీసుకొస్తాడు భువన్ సింగ్. ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేస్తుంది సింధియా. భువన్ సింగ్ అంటే అర్థం ఏమిటని అడుగుతుంది. లైన్ కింగ్ ఆఫ్ ది వరల్డ్ (LION KING OF WORLD) అంటుండగా రైలు కదలడం మొదలయ్యింది. "బై, టేక్ కేర్" అంటూ భువన్‌సింగ్ చేయి ఊపుతుండగా రైలు వేగాన్నందుకుంటుంది. "నీలాంటి స్నేహితుని పొందడం నా అదృష్టంగా భావిస్తాను" అంటుంది సింధియా. ఆ మాటలు గాలికే పరిమితమవుతాయి. భువన్ సింగు ఇచ్చిన హ్యాండు బ్యాగ్‌లో పాసుపోర్టు డబ్బు అన్నీ అమర్చుకొంది. ఆ హడావిడిలో భువన్ సింగ్ అడ్రసు, విజిటింగ్ కార్డు తీసుకోటం మర్చిపోయింది. అతను ఇవ్వలేదు అని ఎంతగానో బాధపడింది. సింధియా తన మీద ఎంత డబ్బు ఖర్చుచేశాడు. అనుకొంటూ ఉండగా చంద్రశేఖరు తనది, భువన్ సింగ్‌ది విజిటింగ్ కార్డులు ఇవ్వడం గుర్తు కొచ్చింది. చాలా సంతోషంగా ఫీలయ్యింది.

మైసూరు చేరుకొని మరుదుగా డాక్టరు చంద్రశేఖరుకి ప్రయాణంలో జరిగిన సంఘటనలతో విశదీకరించి ఉత్తరం రాసింది. ఎంత త్వరగా వీలయితే అంతత్వరగా భువన్ సింగ్ చిరునామా పంపాల్సిందిగా కోరింది. బెంగుళూరు త్వరలో వస్తానని హోటలు అడ్రసు, తారీకు రాసింది. చంద్రశేఖర్ను తప్పక కలవ వల్సిందిగా కోరుతూ ఉత్తరాన్ని ముగించింది సింధియా.

సింధియా ఇండియాను గురించి చెడుగానే వింటుంది. సత్యజిత్‌రే తీసిన సినిమాలు ఫిలిం ఫెస్టివల్‌లో వేసి చూపించినపుడు వెళ్ళి చూసింది. దారిద్ర్యం భరించలేని వారు చెడుతోవల పాలబడతారని, దొంగతనాలు చేస్తారని మాత్రమే తెలుసుకొంది. ఉదాహరణగానే తను ఇండియా వెళ్ళటం, తన సామాన్లు దొంగిలింపబడటం యదార్థమైన అనుభవం అని చవి చూసింది. ఒకరు తన సామాన్లు దొంగిలించి దుఃఖపడేలా చేశారు. రైల్వే పోలీసు, భువన్ సింగుల్లాంటి ఉదార హృదయం గలవారు సింధియాను ఆదుకొని క్షేమంగా తన గమ్యానికి చేర్చారు.

ఇండియాను గురించి చెడు చెప్పిన వార్కి తన అనుభవాన్ని తెలియజేయాలని నిర్ణయించుకుంది. ఈ యదార్ధ సంఘటన తన జీవితాంతం గుర్తుపెట్టుకొంటుంది సింధియా. తను ఆస్ట్రేలియాకి తిరిగి వెళ్ళిపోతే ఇండియాలో జరిగిన దుస్సంఘటన కన్న సద్భావన గురించి మననం చేసుకొంటూ "ఇండియా ఈజ్ ఏ గ్రేట్ కంట్రీ" అని అనుకొంటుంది సింధియా.